కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 23 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- రాష్ట్ర మంత్రి పొంగులేటి



3

# రెవెన్యూ వ్యవస్థకు మచ్చతెస్తే సహించను...

- సంగారెడ్డి జిపిఓల జిల్లా సదస్సులో జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి
- ప్రభుత్వ పెద్దలకు రుణపడి ఉందామని పిలుపు
- భూ భారతి చట్టం రెవెన్యూ చరిత్రలో నూతన అధ్యాయం..
- ప్రభుత్వం మనకు అండగా ఉంది.. టిజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక
- స్వేచ్ఛగా రెవెన్యూలోకి రండి...జీపీఓల సంఘం
- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేంద్ర రావు, వి. లక్ష్మీ నరసింహులు
- సంగారెడ్డిలో ఘనంగా గ్రామ పాలన అధికారుల అవగాహన సదస్సు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన జిపిఓలు
- భూ భారతి చట్టంపై సమగ్రంగా విశ్లేషించిన ముఖ్యఅతిథులు



క్షీణించిపోతున్న రెవెన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం తెస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉందాం....కొందరు వ్యక్తులు రెవెన్యూ వ్యవస్థను కించపరిచేలా వ్యవహరిస్తున్నారు.. అది సరికాదు.. చేతనైతే ప్రభుత్వ నిర్ణయాలను స్వాగతిద్దాం..తప్పుడు విమర్శలు చేసి చరిత్ర హీనులు కావద్దు.. అని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సున్నితంగా హెచ్చరించారు.

సంగారెడ్డి నుండి వనం నాగయ్య, కెరటం న్యూస్

2 లో..

# ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వేజండ్ల సాయి

- ఎట్టకేలకు వెల్లడైన యూత్ కాంగ్రెస్ ఫలితాలు..
- నాలుగు నెలల తరువాత వీడిన ఉత్కంఠ
- ఊహించినట్టే 16 వేల ఓట్లతో వేజండ్ల ను వరించిన పదవి

5



# నేడే కంఠ మహేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ఠ

- మహా అన్నదానం
- హాజరుకానున్న వైరా ఎమ్మెల్యే రామచంద్రనాయక్,
- పలువురు గౌడ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు

4



# జిల్లాలో పర్యటించిన డీఎంహెచ్ఓ డా.బి.కళావతి బాయి




4

# రెవెన్యూ వ్యవస్థకు మచ్చతెస్తే సహించను...

**సంగారెడ్డి నుండి వనం నాగయ్య, కెరటం న్యూస్**


క్షీణించిపోతున్న రెవెన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం తెస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉందాం....కొందరు వ్యక్తులు రెవెన్యూ వ్యవస్థను కించపరిచేలా వ్యవహరిస్తున్నారు.. అది సరికాదు.. చేతనైతే ప్రభుత్వ నిర్ణయాలను స్వాగతిద్దాం..తప్పుడు విమర్శలు చేసి చరిత్ర హీనులు కావద్దు.. అని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సున్నితంగా హెచ్చరించారు. ఎంతో శ్రమించి మన ప్రభుత్వ పెద్దలు తీసుకొచ్చిన చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని అవహేళన చేసిన వారిని ఎటువంటి పరిస్థితుల్లో కూడా సహించను.. రెవిన్యూ వ్యవస్థను కించపరిచేలా పత్రికల్లో, సోషల్ మీడియాలో కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిని చరిత్ర క్షమించదు







అని లచ్చిరెడ్డి హెచ్చరించారు.. రెవిన్యూ వ్యవస్థ అంటేనే ఒక ఆత్మగౌరవం.. ఇలాంటి వ్యవస్థ పట్ల చులకనగా మాట్లాడే వారికి గట్టిగా గుణపాఠం చెబుతాం అని సంగారెడ్డి గడ్డపై జీపీఓల కరతాళ ధ్వనుల మధ్య తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి ధ్వజమెత్తారు. జిపిఓల విధులు, బాధ్యతలు... భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి చైర్మన్ లచ్చిరెడ్డి గ్రామ పాలన అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మీ నరసింహులు, టిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సుకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారానే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. చట్టాలను అధ్యయనం చేసి భూ భారతి చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారత్ చట్టంపై సమగ్రమైన విధానాన్ని రూపొందించారని అన్నారు. ఇటీవల కొందరు జిపిఓల విధివిధానాలు, జీవోలకు సంబంధించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది సరికాదని లచ్చిరెడ్డి సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించి ఖరారు చేసిన చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక చర్యలకు పాల్పడి చరిత్ర హీనులుగా మిగిలిపోవద్దని లచ్చిరెడ్డి హెచ్చరించారు. జిపిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మీ నరసింహులు... మాట్లాడుతూ జిపిఓ లను కొందరు తప్పుదారి పట్టించేలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారని మా దృష్టికి వచ్చిందని ఇది సరికాదని హెచ్చరించారు. గత ఐదేళ్లుగా రెవెన్యూ వ్యవస్థ నుంచి వేరుపడి అనేక విధాలుగా అవమానాలు భరించామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం రావడమే కాకుండా పూర్వ విఆర్వో, వీఆర్ఏల కుటుంబాల్లో వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వానికి తాము రుణపడి ఉంటామని, అపోహలు ఎవరు నమ్మవద్దని జిపిఓ లకు సూచించారు. టిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక మాట్లాడుతూ... భూ భారతి చట్టం రూపకల్పంలో లచ్చి రెడ్డి గారి పాత్ర చాలా ఉందని అన్నారు. ప్రభుత్వానికి విలువ తెచ్చేలా, భూ సమస్యలకు పరిష్కారం చూపే భూ భారతి చట్టాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించడంలో లచ్చి రెడ్డి గారు ప్రభుత్వ పెద్దలతో కలిసి పనిచేశారని రమేష్ పాక సూచించారు. జిపిఓల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్రన్న, రాష్ట్ర నాయకులు...వరంగల్ వేణు, శ్రీను, వికారాబాద్ మల్లన్న, హనుమకొండ శ్రీకాంత్, గద్వాల్ షెక్ షావలి, మేడ్చల్ ప్రకాష్.. మాట్లాడుతూ... కొందరు కావాలని జిపిఓల ను అయోమయానికి గందరగోళాని గురి చేస్తున్నారని అలాంటి వారి పట్ల జిపిఓ లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం జీపీఓల క అండగా ఉందని ప్రభుత్వం మనకు అన్ని రకాల హక్కులు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని గజమాలతో, శాలువాలతో జి పి ఓ లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శివరాం, మల్లేష్, శ్యామ్, అరుణ్, రామచంద్రయ్య, యాదగిరి, శేఖర్, బోళ్ల శ్రీను, ఆర్ వేణు, సీహెచ్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- రాష్ట్ర మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక




పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి అన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ భారతి– కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఇప్పటివరకు 6 మండలాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికయిన నేలకొండపల్లి మండలంలో 32 గ్రామాలకు గాను ఇప్పటి వరకు 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, 1079 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో మేజర్ గా సాదా బైనామాల దరఖాస్తులు 508 ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 10 నుండి 15 శాతం మిస్ మ్యాచ్ సర్వే నెంబర్లు ఉన్నట్లు, సర్వే చేపడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింట్లో వికసించిన తేజం

- సోషల్ వెల్ఫేయిర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో టాపర్ గా నిలిచిన స్టూడెంట్
- ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను 468 మార్కులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన పెరబోయిన ధనలక్ష్మి అనే విద్యార్థిని నేలకొండపల్లి సోషల్ వెల్ఫేయిర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో విద్యనభ్యసించి ఇంటర్ ఎంపీసీ గ్రూప్ లో 470



మార్కులకు గాను 468 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన స్టూడెంట్,తల్లి సూతరి కూలీగా పనిచేస్తూ తన ఇద్దరు కుతుళ్ళను ప్రభుత్వ గురుకులలో చదివించడంతో....తల్లి కష్టం ను అర్థం చేసుకున్న ధనలక్ష్మి చదువులో ముందంజలో రాణించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ రిజల్ట్స్ లో అత్యధిక మార్కులు సాధించిన స్టూడెంట్ ధనలక్ష్మి ని,ఆమె తల్లి ఉమా,తాతా తురక రామచందర్ రావు లను గురుకుల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి శాలువతో ఘనంగా సత్కరించారు. సత్కార కార్యక్రమంలో లెక్చరర్లు జె.సుధారాణి, పి.ప్రభాకర్, వై.అనూష,దుర్గా పాల్గొన్నారు.

## ఇందిరా డైరీ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..



**చింతకాని. కెరటం న్యూస్**

ఇందిరా డైరీ ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలు దిన దిన అభివృద్ధి చెందాలని యాంకర్ పర్సన్ లక్ష్మణరావు తెలిపారు మంగళవారం మండల పరిధిలో చింతకాని జడ్పీఎస్ఎస్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఇందిరా డైరీ పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇందిరా డైరీ పథకంలో డ్వాక్రా సంఘాలకు గేదెలను పంపిణీ చేసి, గేదల ద్వారా వచ్చే పాలను అమ్ముకొని వారు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మధిర నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించిందని దీనిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దీనిపై సురవ తీసుకొని మహిళలను అభివృద్ధి పదాలు నడిపించాలని ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి మహిళ గేదెలను మేపుకొని తద్వారా వచ్చే పాలను అమ్ముకుంటూ వారు అభివృద్ధి చెందాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాంజీ ఏపీఎం శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారి మనోహర్ మాజీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మజీద్ చెన్నకేశవ దేవాలయం చైర్మన్ ఎల్లపల్లి శ్రీనివాసరావు సిపిఎం మండల నాయకులు దేశ బోయిన ఉపేందర్ గద్దం కోటేశ్వరరావు, సిసి అనురాధ భాస్కర్ వి వో అధ్యక్షులు సరిత, ప్రసన్న, లక్ష్మీ వివోఏలు పుష్ప రిజ్వాన అరుణ మస్తానమ్మ తుమ్మల సులోచన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించండి..

- కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా రైతుల సమస్యలపై కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కు తెలియజేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. ముఖ్యంగా, సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులు జాబితాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని, రైతులకు సరైన న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. 1638 సన్నరకం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని సేకరించాలి, కానీ కొనుగోళ్ల కేంద్రాల్లో 1638 సన్నరకం ధాన్యం కొనుగోలు జరగటం లేదని, 1638 సన్నరకం ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మోహన్ రావు, అశోక్, మల్లిదు వెంకన్న, ఆసిఫ్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లెనిన్ 155వ జయంతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఏప్రిల్ 22న సిపిఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం,, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు రష్యా విప్లవ నేత శ్రామిక వర్గ వీర పుత్రుడు కామ్రేడ్ వి.ఐ లెనిన్ 155వ జయంతిని ఖమ్మం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పార్టీ జెండాను ఎగరవేశారు అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ 1870 ఏప్రిల్ 22 లో రష్యాలో ఓల్గానది ఒడ్డున ఒక చిన్న పట్టణంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడని తల్లిదండ్రులు కూడా అభ్యుదయ భావాలు కలిగిన వారు కావటం కారణంగా సహజంగానే ఆ భావాలతో పెరిగినాడని తన అన్నను ఆదర్శంగా తీసుకొని కష్టపడుతూ చదువులో కూడా తోటి విద్యార్థుల కంటే ముందు వరుసలో నిలిచే వాడని చదువుకుంటూనే మార్క్సిజన్ని అధ్యయనం చేస్తూ కార్మికవాడలో గ్రామీణ ప్రాంతాలు పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో తిరుగుతూ ప్రజల వద్దకు వెళు తూ విషయాలు తెలుసుకుని వారికి సంబంధించిన రచనలు చేసేవాడని రష్యా ,చైనా కమ్యూనిస్టు పార్టీల విప్లవస్ఫూర్తితోనే ఇండియాలో వర్గ సంకర రాజకీయాలను ఎండగడుతూ రివిజనిస్ట్ రాజకీయాలను విడనాడి అర్థవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను కూలదోసి నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యసాధనగా చారిత్రక నేపథ్యంలో 1969 ఏప్రిల్ 22, సిపిఐ (ఎంఎల్) ఏర్పాటు ద్వారా ఇండియాలో విప్లవానికి బలమైన పునాదులు వేయడం జరిగిందని నక్సల్ బరి స్ఫూర్తితో దేశంలో అనేక వర్గపోరాటాలు నిర్వహించి దేశానికి ఒక విప్లవ మార్గాన్ని అందించిందని,సిపిఐ (ఎంఎల్) చూపించిన విప్లవ మార్గం సిద్ధాంతపరంగా సరైనదని నిరూపితమైనదనీ రష్యా విప్లవాన్ని ఆదర్శంగా తీసుకొని భారతదేశంలో అనేక విప్లవాలు వెల్లివేత్తయని నాటినుండి నేటి వరకు అనేక ఆందోళన కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు విముక్తి కలిగే మార్గం చూపించిన ఎర్రజెండా అనేక లక్షల ఎకరాలు భూములు ఆదివాసులకు అందించిందని దున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయకు విప్లవాన్ని విరుచుగా చేసుకొని అనేక పోరాటాలు నిర్వహించామని ఆ వెలుగులోనే సిపిఐ (ఎం ఎల్) ప్రయాణిస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి పాముల మోహన్ రావు సహాయ కార్యదర్శి సుభాహాన్ జిల్లా నాయకులు వివి రావు, లక్ష్మి, రమేష్ ,గౌని మోహన్ రావు,ఉమా శంకర్, పటేల్,శ్రీను,మాధవరావు, శ్రీకాంత్, జాన్ రెడ్డి, సంగక్క ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# నేడే కంట మహేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ఠ

- మహా అన్నదానం
- హాజరుకానున్న వైరా ఎమ్మెల్యే రామచంద్రనాయక్,
- పలువురు గౌడ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు











**వనం నాగయ్య, కెరటం న్యూస్**

శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామమైన ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, కొండవనమాల గ్రామంలో వారి కుల దైవం కంట మహేశ్వర స్వామి సురమాంబాదేవి విగ్రహ ప్రతిష్ట నేడు ఉదయం7:54 గంటలకు ప్రాణ ప్రతిష్ట జరగనుందని వత్సవాయి రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక వైరా ఎమ్మెల్యే రామచంద్రనాయక్, పలువురు గౌడ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఇంటింటా జలబిందెలు తీయటం జరిగిందాన్నారు. గుడి వద్ద గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, నవగ్రహ పూజ, వాస్తు పూజ, గండ దీపం,గణపతి హోమం కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి హోమం, కుంకుమ పూజ దీపోత్సవం జరిగిందని ఆయన తెలియజేశారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం జరగనుందన్నారు. కావున ఈ మహా అన్నదాన కార్యక్రమానికి అనేకమంది హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా కోరారు. సాయంత్రం గ్రామదేవతల పూజ,బోనాలు తీయడం, స్వామి కథ, స్వామి వారి కళ్యాణం జరగనుందని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణంతో ప్రాణప్రతిష్ట తంతూ ముగుస్తుందని తెలిపారు.

# విభజన విధానాలను బిజెపి విడనాడాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

విభజన విధానాలను బిజెపి విడనాడాలని, ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల విధానాలను తిప్పి కొట్టాలని నగర మేయర్ పునకొల్లు నీరజ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. బిజెపి విధానాలను నిరసిస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరం33,34 డివిజన్లో కార్యక్రమాలు నిర్వహించింది. ఈ కార్యక్రమం సాదే శంకర్, బెదరం సత్యనారాయణ (మాజీ కౌన్సిలర్), నల్లపు శ్రీనివాస్ వారి సారథ్యంలో నిర్వహించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బిఎలిబ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాలు జరిగాయి. గాంధీ బొమ్మ సెంటర్ నుండి ర్యాలీలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాల లో సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న నీరజ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పెర సరిత ఉపేందర్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, గజ్జల లక్ష్మి వెంకన్న , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కె లతీఫ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు అర్వపల్లి శివ, యేసుబోయిన శ్రీశైలం, వెన్న పండు, బాలిని శ్రీనివాస్, పత్తికొండ శ్రీనివాస్, తోళ్ల కుటుంబరావు,బుర్రె లక్ష్మీనారాయణ, గెల్లా కృష్ణవేణి, మంగ, బొమ్మ గాని సైదులు, ఎస్.కె. రజ్జి, మరియు డివిజన్ ముఖ్య నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.





# జిల్లాలో పర్యటించిన డీఎంహెచ్ ఓ డా.బి.కళావతి బాయి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, జిల్లా ప్రధాన ఆసుపత్రి, శ్రీ చైతన్య కళాశాల (S.C.I.T. పాలిటెక్నిక్ ), ఆరోగ్య ఉప కేంద్రం, గొల్లగూడెం లను క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవల పర్యవేక్షణలో భాగంగా పర్యటించారు. డి.ఎం. హెచ్. ఓ. గారితో పాటు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.చందునాయక్ కార్యక్రమాల్ని పర్యవేక్షణ చేశారు. జిల్లాలో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో డ్రాప్ అవుట్, లెఫ్ట్ అవుట్ పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పిల్లలు కు టీకాలు వేస్తున్న పిల్లలను పరిశీలించారు. ప్రభుత్వ టి.బి. ఆసుపత్రిని సందర్శించి ఓ.పి.సేవలు, లాబొరేటరీ సేవలు, పేషంట్ల రిజిస్టర్ చెక్ చేశారు. ఇన్ పేషంట్లను కలిసి వారి ఆరోగ్యపరిస్థితిని పరీక్షించారు. డాక్టర్లు చెప్పిన ప్రకారం మందులు జాగ్రత్తగా వాడాలని, ఈ మందులతో టి.బి. పూర్తిగా తగ్గిపోతుందని, మంచి పోషకాహారం తీసుకోవాలని, నిరాశ నిస్పృహ చెందకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, కోలుకొని ఇంటికి వెళ్లాక మద్యం, స్మోకింగ్ మొదలైన చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేషంట్లకు తెలిపారు. టి.బి.నియంత్రణ కేంద్రంలో పేషంట్లకు అందిస్తున్న సేవలు, సిబ్బంది వివరాలు జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. వరికూటి సుబ్బారావు ను అడిగి తెలుసుకున్నారు. టి.బి. సూపర్వైజర్లు అవుట్ పేషంట్ల ఇంటికి వెళ్లి మందులు (డోస్) క్రమం తప్పకుండా సరిగ్గా వాడుతున్నారా? లేదా? పరిశీలించాలని, వారు సరైన ఆహారం తీసుకునేలా ప్రోత్సాహించాలని, వారికి హెల్త్ ఎడుకేషన్ చేయాలనీ, టి.బి. పేషంట్లకు ప్రభుత్వం అందిస్తున్న పోషణ పారితోషికం సరిగ్గా అందుతున్నాయా, లేవా విషయాలు పరిశీలించాలని తెలిపారు. ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో వున్నా తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ను, పి.పి.యూనిట్ లను ఆకస్మికంగా పర్యవేక్షించారు.మెడికల్ సూపరింటెండ్ డా.ఎల్.కిరణ్, పాతాలజిస్ట్ డా.సందీప్ లతో కలిసి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. చైతన్య ఇన్స్టిట్యూషన్ అండ్ టెక్నోలోజీ ఇంజనీరింగ్ కళాశాలలో జరగబోయే కళాశాల ఫెస్ట్ కు సన్నద్ధంగా ఈరోజు కళాశాల విద్యార్థులచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, దాదాపు 61 మంది విద్యార్థులు రక్తదానం చేయగా 61 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.మురళీ కృష్ణ, డా.వి.సుదర్శన్, కో-ఆర్డినేటర్ ఎం. శ్రీకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. గొల్ల గూడెం లోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి సందర్శించారు. ఆర్.బి.ఎస్.కే. టీం డాక్టర్ రాంకృష్ణ ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ అబ్దుల్ అలీం దాదాపు 30 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా మెంటల్లీ రిటార్డెడ్ సమస్య వున్న ఒక్కరికి రేపు ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్లి చూపిస్తారని తెలిపారు.



# భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

ఖమ్మం/నేలకొండపల్లి, కెరటం న్యూస్

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం చెన్నారం, అజయ్ తాండ, భైరవునిపల్లి గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్





మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు,అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. చెన్నారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 54, అజయ్ తాండ గ్రామానికి సంబంధించి 4, భైరవునిపల్లి గ్రామానికి సంబంధించి 82 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వేజండ్ల సాయి

- ఎట్టకేలకు వెల్లడైన యూత్ కాంగ్రెస్ ఫలితాలు..
- నాలుగు నెలల తరువాత వీడిన ఉత్కంఠ
- ఊహించినట్టే 16 వేల ఓట్లతో వేజండ్ల ను వరించిన పదవి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ఎట్టకేలకు మంగళవారం వెల్లడించారు. కెరటం న్యూస్ కు అందిన సమాచారం ప్రకారం. గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలను వివిధ కారణాలతో రాష్ట్ర కమిటీ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాలుగు నెలలుగా ఎంతో ఆశగా



ఎదురుచూసిన యూత్ కాంగ్రెస్ ఫలితాలను విడుదల చేస్తూ జాతీయ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నిర్ణయం వెల్లడించాయి. కాగా గతంలో అందరూ ఊహించినట్టుగానే ఖమ్మం జిల్లాకు చెందిన వేజండ్ల సాయికుమార్ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనట్లు వెల్లడించారు. సుమారు 16 వేలకు పైగా ఓట్లు సాధించిన వేజడ్ల సాయి తిరుగులేని విజయాన్ని నమోదు చేసినట్లు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వెల్లడించారు. కాగా ఖమ్మం నగరానికి చెందిన యడ్లపల్లి సంతోష్ ఉపాధ్యక్షుడిగా సుమారు 8300 పైచిలుకు ఓట్లను సాధించినట్టు తెలుస్తోంది. నాలుగు నెలలపాటు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు మంగళవారం వెల్లడి కావడంతో ఉత్కంఠకు తెరపడినట్టుంది అని పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు కెరటం న్యూస్ ప్రతినిధితో వ్యాఖ్యానించారు.

# ఇంటర్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కాలేజి ప్రభంజనం





వనం నాగయ్య, కెరటం న్యూస్

2025 సీనియర్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలోఎంపీసీ విభాగంలో షేక్. సానియా 989/1000 షేక్. రియాజ్ 986/1000 బైపీసీ విభాగంలో జి. భాగ్య లక్ష్మి 943/1000 షేక్. నగీనా 920/1000 సిఈసి విభాగంలో ఎం.గౌతమీ 933/1000 ఎం. శ్రావణి 909/1000 హేచ్.ఈ.సి విభాగంలో ఎం డి. ఫరీనా 826/1000 ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో షేక్. రూబీనా 442/470 ఎం. నాగ స్రవంతి 423/470 బైపీసీ విభాగంలో తేజ శ్రీ 389/440 సీఈసి విభాగంలో షేక్. అప్సనా 394 షేక్. అప్సనా బేగం 389 మార్కులు సాధించరని విద్యా సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత కరెస్పాండంట్ సంక్రాంతి రవి కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ రావు, లింగ రావు, అధ్యాపకులు వేణు, రాము, చైతన్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ, సదస్సు పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ శుక్రవారం సాయంత్రం 4గంటలకు నూతన కలెక్టరేట్ నుండి టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ అనంతరం సాయంత్రం 6 గంటల నుండి టీఎన్జీవో ఫంక్షన్ హాల్ నందు ఉద్యోగుల సదస్సు నిర్వహిస్తున్నామని, బైక్ ర్యాలీ, సదస్సుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు స్థానిక యుటిఎఫ్ భవన్ నందు మంగళవారం రోజు ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ సోదర, సోదరీమణులందరూ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ, సదస్సుకు హాజరై జిల్లా ఉద్యోగుల ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. 25వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ఐడిఓసి నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై, టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందని టియస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, జులై 2023 నుండి పిఆర్సీ చెల్లించాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా టిజిఇజెఎసి తో సమావేశమై సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియస్ యుటియఫ్ నాయకులు నాగమల్లేశ్వర రావు, వెంకన్న, రాంబాబు, ఉద్దండ్ షరీఫ్, సురేష్, నాగేశ్వర రావు, కేశ్యా, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోతర్ల ప్రసాద్‌కు నివాళి



కారేపల్లి, కెరటం న్యూస్

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన పోతర్ల ప్రసాద్ సంతాప సభ మాణిక్యారం గ్రామ శాఖ సభ్యులు పద్దూరి వీరబాబు అధ్యక్షతన మంగళవారం జరిగింది ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం మాట్లాడుతూ ఖమ్మం మున్సిపాలిటీ కార్మికుడిగా పనిచేస్తూ ఖమ్మం టూ టౌన్ శాఖ పార్టీ సభ్యుడు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకుడిగా ఉండి కార్మికుల సమస్యలు కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని తదితర సమస్యలు సిఐటియు ఆధ్వర్యంలో.ఖమ్మం టూటౌన్ పార్టీ నిర్వహించే కార్యక్రమంలో చూడుకైనా పాత్ర పోషిస్తూ అందరి మన్ననలు పొందిన ప్రసాద్(38)అనారోగ్యం కారణంగా ఖమ్మం హాస్పటల్ సోమవారం మృతి చెందాడు స్వగ్రామం గ్రామం మాణిక్యారంలో మంగళవారం ప్రసాద్ మృతదేహం సిపిఎం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ కొండబోయిన నాగేశ్వరరావులు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసాద్ కుటుంబం మొత్తం పార్టీ సభ్యులుగా కొనసాగుతూ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని కుటుంబ అడుగుజాడలోని ఖమ్మం మున్సిపాలిటీ కార్మికుడిగా వెళ్లినప్పటికీ అక్కడ కూడా అదే జెండా నీడలో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఇచ్చే ప్రతి పిలుపులో టూ టౌన్ ప్రాంతం అన్ని కార్యక్రమాల్లో ప్రసాద్ ముందుండేవాడని ప్రసాద్ మృతి కుటుంబంతో పాటు పార్టీ ఉద్యమాలకు లోటు ప్రసాద్ ఆశయ సాధన కోసం అందరం కార్మిక వర్గ సోషలిస్టు.దోపిడి రహిత సమ సమాజం స్థాపన కోసం కృషి చేయాలని వారు అన్నారు